RNI No. APTEL . 2008/26479 Postal Reg. No. R&D/RNP/HSE/897/2015-17: Date of Publication 5th of every month. Postage Date: 9th of every month

# క్షత్రియప్రభ

తెలుగు మాస పత్రిక

# KSHATRIYA PRABHA

సంపుటి: 07 | సంచిక: 09 | హైదరాబాద్ | జూలై 2015 | పేజీలు: 16 | వెల ₹. 10/-



## ఇందులో ఏమున్నాయంటే...


- గోదావరి పవిత్ర పుష్కరాలు
- రెండేళ్ళలో ఫరీదాబాద్ భవన సముదాయం
- పార్లమెంటులో అల్లూరి విగ్రహం
- తెలుగునేలపై క్షత్రియ ప్రముఖులు

**నూతన శీర్షికలు...**

మహిళల కోసం - కూరగాయలతో ఊరగాయలు

తెలుగు నేలపై క్షత్రియ తేజాలు

- Success journey from Pothumarru...
- Sileru Hydro Power - a boon to AP...
- You are your mind
- Art of being well

# గోదావరి పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు

ప్రాణికోటి మనుగడకు ఆధారం నీరు. నీరు పుట్టిన తరువాతే జీవకోటి ఉద్భవించింది. జలాధారాల వెంటనే తొలుత నాగరికత విస్తరించింది. అలాంటి జలాన్ని దేవత రూపాలనిచ్చి తల్లిగా ఆరాధించడం హిందూ సంప్రదాయం. అలాగే నదీ స్నానాలు, కోనేటి స్నానాలు, సముద్ర సాన్నానాలు, మాగ స్నానాలు, మంగళ స్నానాలు - అని హిందూ సాంప్రదాయం నీటితో ముడి పడి ఉంది. అలాగే తీర్థయాత్రలు అని పుణ్యక్షేత్రాల దర్శనం కూడ నీటితో ముడిపడి ఉంది. శ్రాద్ధకర్మలు, పిండ ప్రదానాలు, తర్పణాలు కూడ జలంతో ముడిపడినవే. నదీతీరంలో పితృకర్మలాచరించడం మోక్షదాయకమని పెద్దలు చెప్తారు. పితరులను ఉద్ధరించడానికి భాగీరథుడు గంగానదిని భూమికి తీసుకు వచ్చాడని పురాణాలు చెప్తున్నాయి. తిలోదకాలు ఇచ్చామంటే స్వస్తి వాచకం చెప్పేడమని లోకోక్తి. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్యప్రదమని హిందువుల విశ్వాసం.




తైత్తరీయ ఉపనిషత్తు బ్రహ్మ నుండి ఆకాశం, ఆకాశం నుండి వాయువు, వాయువు నుండి జలం, జలం నుండి భూమి, భూమి నుండి ఔషధులు, ఔషధుల నుండి అన్నం, అన్నం నుండి జీవుడు పుట్టాయని వివరిస్తుంది. ఇలా జీవరాశులకు ప్రధానమైన జలం స్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. పుష్కరం అంటే పన్నెండు సంవత్సరాలు, ఒక భారత కాలమానం. ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి భారతదేశంలోని 12 ముఖ్యమైన నదులన్నింటికి 'పుష్కరాలు' వస్తాయి. పుష్కర సమయంలో ఆయానదులలో స్నానం చేస్తే ప్రత్యేక పుణ్యఫలం ప్రాప్తిస్తుందని హిందువులు భావిస్తారు. బృహస్పతి ఆయా రాశులలో ప్రవేశించినప్పుడు ఆయానదికి పుష్కరాలు వస్తాయి. బృహస్పతి ఆ రాశిలో ఉన్నంతకాలం ఆ నది పుష్కరంలో ఉన్నట్టే. పుష్కరకాలం సాధారణంగా ఒక సంవత్సరం పాటు ఉంటుంది. పుష్కరకాలంలోని మొదటి పన్నెండు రోజులను ఆది పుష్కరం అని, చివరి పన్నెండు రోజులను అంత్య పుష్కరం అని వ్యవహరిస్తారు. ఈ మొదటి, చివరి పన్నెండు రోజులు మరింత ప్రత్యేకమైనవి.

బృహస్పతి సింహరాశిలో ప్రవేశించడంతో ఈ సంవత్సరం జులై 14న గోదావరి పుష్కరాలు మొదలై 25తో ముగియనున్నాయి. గౌతమ మహర్షి కఠోర తపస్సు కారణాన భూలోకానికి తేబడిన గంగానది పాయ గౌతమిగా, గోదావరిగా ప్రసిద్ధికెక్కింది. గంగానది అంశగా భావించే గోదావరి మహారాష్ట్రలోని నాసిక్ త్రయంబకంలో ఆవిర్భవించి, ఆ రాష్ట్రంలో 136 కిలోమీటర్లు ప్రయాణించి, నిజామాబాద్ జిల్లా కందకుర్తి దగ్గర తెలంగాణలో ప్రవేశిస్తుంది. నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలోని బాసర, ధర్మపురి, కాళేశ్వరం, ఏటూరు నాగారం, భద్రాచలం ప్రదేశాల మీదుగా 480 కిలోమీటర్లు ప్రవహించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల గుండా పారి అంతర్వేది దగ్గర సముద్రంలో కలుస్తుంది. అందుచేత ఈ సారి రెండు రాష్ట్రాలలో గోదావరి పుష్కరాలు అత్యంత వైభవంగా, ప్రతిష్ఠాత్మకంగా ఆయా ప్రభుత్వాలు నిర్వహించనున్నాయి. అన్ని ముఖ్య ప్రాంతాలలో స్నాన ఘట్టాలు ఏర్పాటుచేసి యాత్రికుల సౌకర్యాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అంగరంగ వైభోగంగా, నభూతో అన్న రీతిలో జరుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. దక్షిణ భారతదేశంలోని నదులన్నింటిలో పెద్దదైన గోదావరి నది, గంగా నదికంటే కూడా ప్రాచీనమైనదని పురాణోక్తి. గోదావరినే దక్షిణ గంగ అని కూడా అంటారు.

పుష్కరాలనేవి ప్రధానంగా ఆచార వ్యవహారాలతో కూడుకున్న ఓ పవిత్రమైన కార్యక్రమం. పుష్కరుడు పన్నెండేళ్ళకోసారి నదులను ఆవహిస్తాడని, పుష్కర సందర్భంగా నదీ స్నానం చేస్తే పుణ్యం కలుగుతుందనే నమ్మకం ఆబాలగోపాలానికి ఉంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, నమ్మకాల నేపథ్యంలో, పుష్కర స్నానం చేసిన వారికి ఆయువు, ఆరోగ్యం, ఐశ్వర్యం, కలుగుతాయి. పుష్కర సందర్భంగా పితృ తర్పణాలు, శ్రాద్ధ కర్మలు, నిర్వహిస్తే పుణ్యలోకాల్లో ఉన్న పెద్దలు సంతృప్తి చెందుతారు. అందుకే పవిత్ర నదీ స్నానం చేసేందుకు లక్షలాది మంది ఆసక్తి కలబరుస్తారు. అలాంటి పుష్కరాలను తెలంగాణ, ఆంధ్రలోని గోదావరి నది ప్రవహించే ప్రదేశాలలో ఘనంగా, అద్భుతంగా నిర్వహించాలనేది ప్రభుత్వాల సంకల్పం. దీన్ని ప్రభుత్వ కార్యక్రమం లాగా కాకుండా, ప్రభుత్వ బాధ్యతలాగా నిర్వహించ తలపెట్టాయి.

భక్తులందరికీ సౌకర్యాలు కలిగించే బాధ్యత, శాంతి భద్రతలు కాపాడే బాధ్యత, ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలదే. దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పీఠాధిపతులను ప్రభుత్వాలు ఆహ్వానించాయి. ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి, హైదరాబాద్‌తో సహా ఇతర ప్రదేశాల నుంచి గోదావరి నదీ స్నానానికి వెళ్లదలచుకున్న వారికి అన్ని రకాల రవాణా సౌకర్యం కలిగించడానికి, పుష్కర స్నానం చేసినవారికి సమీపంలోని దేవాలయాల్లో భగవత్ దర్శనం చేసుకోవడానికి ఆయా దేవాలయాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడానికి ప్రభుత్వాలు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాయి.

అదే విధంగా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఒరిసా, తమిళనాడు, కర్నాటక, నుంచి పుష్కర స్నానాలకు రాదలచ్చుకునే యాత్రికులకు కూడా సౌకర్యాలు పూర్తిచేశాయి. ముంబయి, భీవండి, షోలాపూర్, సూరత్‌లాంటి ప్రదేశాలలో ఉన్న తెలంగాణ ప్రజలు కూడా పుష్కరాలలో పాల్గొనేలా గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అవగాహన ప్రచారం జరిగింది. ఉత్తర భారతదేశంలో కూడా తెలంగాణ గోదావరి పుష్కరాల గురించి విరివిగా ప్రచారం జరిగింది.

మహిళల కోసం ప్రత్యేక సదుపాయాలు జరిగాయి. యాత్రికుల రద్దీని క్రమబద్ధీకరించే ఏర్పాట్లు కూడా జరిగాయి. వైద్య శిబిరాల ఏర్పాట్లకు కూడా చర్యలు చేపట్టింది ప్రభుత్వం ఈ అవసరాలన్నీ గుర్తించిన ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు, సంబంధిత శాఖల మంత్రులు పూర్తి స్థాయిలో తలమునకలయ్యారు. ఏడాది క్రితమే, గోదావరి పుష్కర ఏర్పాట్లకు శ్రీకారం చుట్టడం జరిగింది. నెల నెలా అధికారులతో, సబంధిత మంత్రులతో సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరిగింది. మంత్రివర్గ ఉపసంఘాలు కూడా ఏర్పాటు చేశారు.

ఉత్కృష్టంగా, వేదోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా యజ్ఞయాగాదుల నిర్వహణ, విశేష పూజలు, పితృ తర్పణాలు, నూతన వధూవరుల పుణ్య స్నానాలు, ఇతర పుణ్య కార్యాలు జరుపుకునేందుకు వీలుగా ఏర్పాట్లు జరిగాయి. ధార్మిక దృష్టితో ఆలోచన చేసిన ముఖ్యమంత్రులు పుష్కర సందర్భంగా అవలంబించాల్సిన పద్ధతులను, అనుసరించాల్సిన విధానాలను, పరిపూర్ణంగా అవగాహన చేసుకోవడానికి, వివిధ పీఠాధిపతుల సలహాలు సూచనలు తీసుకోమని ఆదేశాలు జారీచేశారు. దానికనుగుణంగా ప్రభుత్వ సలహాదారులు, ఇతర ఉన్నతాధికారులు బృందంగా పీఠాధిపతుల సందర్శనార్థం వెళ్లి వారిని పుష్కరాలకు ఆహ్వానించి వచ్చారు. ◆



నయనానందం కంటే హృదయానందం గొప్ప.

# ఎడిటర్ వాయిస్



## డేటా బ్యాంక్ తక్షణ కర్తవ్యం

ఒక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలంటే శ్రద్ధ, అంకిత భావం, పట్టుదల ఎంత అవసరమో సమాచార సేకరణ కూడా అంతే అవసరం. అందునా దేశవ్యాప్తంగా క్షత్రియ, రాజ్‌పుట్ సామాజిక వర్గానికి సహాయ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి జాతి పురోభివృద్ధికి కృషి చేయడం ఒక మహా యజ్ఞం. దీనికి ప్రతి వ్యక్తి, సంస్థ, వ్యవస్థ మొత్తం పని చేయాలి. ఎఐకెఎఫ్, ఎఫ్‌కెఎస్ఎస్ క్షత్రియ సామాజిక వర్గం సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్నాయి. యువతీ యువకుల భవిష్యత్తుకు బంగారు బాటవేసి వారికి ఉన్నత స్థానాలు కల్పించేందుకు, సామాజిక వర్గంలో అర్హులను, ఆపన్నులకు ఇతోధిక సహాయం అందించేందుకు, విద్య, ఉపాధి, కుటుంబ, వివాహపరంగా సమాచారం క్రోడీకరించాల్సిన కర్తవ్యం మన ముందుంది. గ్రామస్థాయి నుంచి వివిధ ప్రాంతాల్లో స్థిరపడి చేయూత కోసం ఎదురు చూస్తున్న వారి కుటుంబాల వివరాలు లేకుండా వారికి చేరువై అవసరాలు తీర్చడం అసాధ్యం. ఆర్థిక వసతులున్నా, యంత్రాంగం ఉన్న అర్హతలు కలిగి అవసరాలు తీర్చుకునే అవకాశాలు లేని వారి గురించి క్షుణ్ణంగా సమాచారం సేకరించి, భద్రపరచ వలసిన సమయం ఆసన్నమయ్యింది. సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా అమలు అయ్యేందుకు గణాంకాలు అత్యవసరం. పారిభాషిక వ్యవహారంలో దీనినే డేటా బ్యాంక్‌గా వ్యవహరిస్తారు. స్తోమత లేక ఆర్థిక అవసరాలు తీర్చుకోలేక సహాయం కోసం ఎదురుచూసే క్షత్రియ కుటుంబాల వివరాలను గ్రామ స్థాయి నుంచి సేకరించి పూర్తి వివరాలను నిక్షిప్తం చేసేందుకు ఒక కార్యాచరణను రూపొందించాం. ఆర్థిక బలహీనులకు చేయూత నిచ్చేందుకు స్తోమత కలిగిన మంచి హృదయం కలిగిన వితరణ శీలురైన వదాన్యులు మనలో ఎందరో ఉన్నారు. నిస్సహాయంగా ఉన్న వారిని ఆదుకున్ననాడే సంపద వికేంద్రీకృతమై సమాజం పురోభివృద్ధి చెందుతుంది. ఈ కార్యక్రమాలను జాతీయ స్థాయిలో ఎఐకెఎఫ్, ఎఫ్‌కెఎస్ఎస్ బాధ్యులు మాత్రమే నిర్వహించలేరు. అందరీ సహాయ సహకారాలు అవసరం. ప్రాథమిక స్థాయి నుంచి వ్యక్తిగత వివరాలను సేకరించి వాటిని పొందుపరచి ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్/పోర్టల్ సిద్ధం చేయాలని నిర్ణయించాం. విషయ సేకరణను ఆశామాషీగా తలచక జవాబుతారీతనం, బాధ్యత, అంకితభావంతో కృషి చేయాలి. కొన్ని మార్గదర్శక సూత్రాలను ఎంచుకుని ఈ విషయ సేకరణకు సమర్థులైన వ్యక్తులను బృందంగా ఏర్పాటు చేసుకోవాలి. వారు ఈ మహాయజ్ఞాన్ని పూర్తి కాలం బాధ్యతగా స్వీకరించే వారై ఉండాలి. ఈ కృషికి నడుం బిగించే వారికి తగిన ఆర్థిక ప్రోత్సాహకాలు కల్పిస్తే స్పష్టమైన గణాంకాలు సిద్ధం చేసుకోవచ్చు. సమీకరించిన డేటాను ఒక విస్పష్ట విధానంలో క్రోడీకరించి వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేస్తే దేశ వ్యాప్తంగా, అంతర్జాతీయంగా ఆ సమాచారం అందుబాటులోకి వస్తుంది. ఫెడరేషన్ అంతర్జాతీయ స్థాయిలో విస్తృతమవుతున్నందు వల్ల ఆర్థిక స్తోమత వదాన్యత ఉన్న వారు తమకు చేతనయిన రీతిలో వనరులు సమకూర్చేందుకు అవకాశం ఏర్పడుతుంది. విద్యార్థులు, ఉద్యోగార్థులు, వివాహార్థులు కూడా తమకు కావాలసిన సహాయాన్ని సమితుల స్థాయి నుంచి పొందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఆపన్నుల సమాచారం క్రోడీకరించ కలిగితే రానున్న కాలంలో సంక్షేమ కార్యక్రమాలు మరింత ఉధృతంగా అమలు చేసుకోవచ్చు. అప్పుడే భవిష్యత్తు తరాలకు స్థైర్యం, విశ్వాసం కలిగించగలుగుదాం. ఈ డేటా బ్యాంక్ సమితులకు, సంఘాలకు, ఫెడరేషన్‌కు ఎంతగానో ఉపకరిస్తుంది. స్థానికంగా క్షత్రియ సేవా సంఘాలు వనరులను సమకూర్చుకుని సాయపడటం సాధ్యం కాదు కనుక ఫెడరేషన్‌కు అనుబంధం అయితే పటిష్టంగా పనులు జరుగుతాయి. ఫెడరేషన్ బలోపేతమైనప్పుడే అవసరాలలో సహాయం కోసం ఎదురుతెన్నులు చూసే వారికి కింద స్థాయి సమితుల సహకారంతో చేయూతనందించేందుకు వీలవుతుంది. సమితులు కూడా నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి మరింత ఉత్సాహంగా పనిచేయవలసిన సమయం ఆసన్నమయ్యింది. అందరం కలిసి అడుగులు వేసినప్పుడే ఏదైనా సాధ్యం అవుతుంది. ముందుగా డేటా బ్యాంక్‌పై దృష్టి సారిద్దాం.

పి. రాఘవరాజు



# తల్లి ప్రేమ

సృష్టిలో కరగనిది తరగనిది, మరెందులోనూ కనిపించనిది. భూమి కన్నా విశాలమయినది, చందమామ కన్నా చల్లనయినది. సూర్యుని కన్నా ప్రకాశవంతమయినది, ఆప్యాత అనురాగాల గొప్ప నిధి, అదే తల్లి ప్రేమ, అమ్మ ప్రేమ డబ్బుతో కొనలేదిని. అమ్మ బంధం ఎప్పటికీ తెంచుకోలేనిది. అమ్మ పంచే ఆప్యాయత ఆకాశంతో పోల్చలేనిది. అమ్మ పంచే మమకారం ఏ విపణిలోను దొరకనిది. ఈ లోకంలో తల్లి ప్రేమ అనేది చాలా విలువైనది. తల్లి ప్రేమలో కల్మషం అంటూ ఏమి ఉండదు. తల్లి ఎప్పుడూ కూడా తన బిడ్డలను ఒకేరంగా చూసుకుంటుంది. బిడ్డలు ఎంత పెద్దవారైనా ఆ తల్లికి ఇంకా చిన్న పిల్లల వలె కనిపిస్తారు. పక్షి తన రెక్కలతో పిల్లలను కాపాడుతుంది. గూడు తయారు చేసుకుంటుంది. రెక్కలు రాని చిట్టి తల్లి కోసం ఆ తల్లి పడరాని పాట్లు పడుతుంది. తల్లి ప్రేమను చవిచూసిన వారికి తెలుసు తల్లి విలువ. మన నోట్లో అమృత బిందువులు చిలికింది అమ్మే కదా. మనం ఏవేళ వచ్చినా అననంపెట్టే తల్లి ఆమె. మనం తల్లికి ఏమిచ్చినా రుణంతీరదు. "గూడులేని పిల్లలకు తెలియాలి గూటి విలువ" రక్షించే చేతులు లేని అనాథలకు తెలుసు చేతుల వెచ్చదనం" అన్న మాటలు అక్షర సత్యాలు. పక్షులు గూటి నుండి ఎగిరిపోయినట్లు పిల్లలు చదువుకొని జీవనయానంలో స్థిరపడి, వారి కుటుంబాలు వారికి ఏర్పడతాయి. మగపిల్లవాడు వివాహానికి ముందు తల్లిపై ఆధారపడతాడు. తన దగ్గర ఉన్నవి అమ్మకు ఇవ్వాలని, తల్లిదండ్రుల కోసం ఏవో చేయాలని తపన పడతాడు. వివాహానంతరం ఆ దృక్పథంలో కొంత మార్పు కనిపిస్తుంది. ఈ విధంగా కొడుకు తల్లికి దూరం కావటం జరుగుతుంది. ఎల్లప్పుడూ బిడ్డల గురించే ఆరాటపడే గొప్ప హృదయం ఆమెది. మన గురించి తపనపడే ఆరాటపడే ఆమె హృదయం ముందు మనమిద్దామనుకున్న బహుమతులన్నీ దేనికీ సాటికాదు. చాలా తక్కువగా ఉంటాయి. తల్లి ఎప్పుడూ కూడా తన బిడ్డల గురించి తపనపడుతుంది. ఎప్పుడూ బిడ్డల బాగు గురించి ఆలోచిస్తుంది. ఈ ప్రపంచంలో తల్లి ప్రేమ కంటే విలువైనది మరొకటి లేదు.

–నందిరాజు


ఎడిటర్
పి. రాఘవరాజు
✆ : 98499 91919
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
నందిరాజు రాధాకృష్ణ
✆ : 98481 28215
ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు
ఐఎస్ఎన్ రాజు
✆ : 96766 86158
పబ్లికేషన్స్ కన్సల్టెంట్
కె. రఘురామరాజు
✆ : 98493 50555




*అనుబంధం ఏర్పడకుండా అనురాగం జనించదు.*

# రెండేళ్ళలో ఫరీదాబాద్ భవన సముదాయ నిర్మాణం

**ఢి**ల్లీ శివారు ఫరీదాబాద్‌లో హర్యానా ప్రభుత్వం మంజూరు చేసిన సువిశాల స్థలంలో దేశంలోనే తలమానికం కాగల క్షత్రియ/రాజ్‌పుట్ కేంద్ర కార్యాలయ భవన సముదాయం నిర్మాణం రెండేళ్ళలో పూర్తి చేయాలని అఖిల భారత క్షత్రియ సమాఖ్య (ఆల్ ఇండియా క్షత్రియ ఫెడరేషన్) నిర్ణయించింది. చండీఘర్ నగర సరిహద్దు జిరాక్‌పూర్‌లోని షాగున్ హోటల్ ఆవరణలో జూన్ 14న జరిగిన ఎఐకెఎఫ్ పాలకమండలి (గవర్నింగ్ కౌన్సిల్) సమావేశంలో భవన సముదాయ నిర్మాణం గురించి సుదీర్ఘంగా చర్చించారు.

దేశం నలుమూలల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరైన గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి పార్లమెంటు సభ్యుడు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ దిగ్విజయ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ఎఐకెఎఫ్ అధ్యక్షుడు శ్రీ పి. రాఘవరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా మేజర్ జనరల్ (రిటైర్డ్) జి.ఎస్.జామ్‌వాల్, లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) బి.ఎన్.జైస్వాల్, మేజర్ జనరల్ (రిటైర్డ్) బిక్రంసింగ్ కన్వర్ పాల్గొని ప్రసంగించారు. కో ఆర్డినేటర్ రాణా కెపిసింగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ వినయ్ బదోరియా సమావేశ నిర్వహణ బాధ్యతలు దిగ్విజయంగా నిర్వర్తించారు. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ము-కాశ్మీర్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుంచి ఎఐకెఎఫ్ కౌన్సిల్ సభ్యులు అత్యంత ఉత్సాహంతో హాజరయ్యారు.

జాతీయ కేంద్రంగా క్షత్రియ భవన్ నిర్మాణ లక్ష్యం, ప్రయోజనాలు ధ్యేయంగా చేయి చేయి కలిపి అడుగులు వేస్తే విజయం సాధించవచ్చునని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. దక్షిణ, ఉత్తర, తూర్పు, పశ్చిమ భాగాల నుంచి విదేశాల నుంచి దేశ రాజధాని నగరానికి వచ్చే క్షత్రియ రాజ్‌పుట్ వర్గీయులకు అన్ని సేవలు, సదుపాయాలు, సమాచారం అందుబాటులో ఉంచడంతో పాటు విద్యావంతులైన యువతీ యువకులకు ఉద్యోగం, ఉపాధి, విద్య పరంగా తగిన శిక్షణ ఇచ్చి వారికి ఉన్నత స్థానాలు కల్పించడం ప్రధాన ధ్యేయమన్నారు.

ఉద్యోగ అవకాశాలు, వృత్తి నైపుణ్యంలో శిక్షణ, ఉద్యోగలభ్యత తదితర అంశాలను అందరికీ అందుబాటులో ఉంచడం లక్ష్యమని వక్తలు స్పష్టం చేశారు. యువతీ యువకులను అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు "సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఎడ్యుకేషన్" నెలకొల్పడం, అందులో అనుభవం, ప్రావీణ్యం కల బోధన, బోధనేతర సిబ్బంది ఎంపిక, నియామకంలో తీసుకోవలసిన శ్రద్ధ గురించి ప్రస్తావించారు. వివిధ పనుల మీద ఢిల్లీ వచ్చే క్షత్రియ సామాజిక వర్గీయులకు వసతి, భోజన, రవాణా, ఆరోగ్య సదుపాయాలు క్షత్రియ భవన సముదాయంలో కల్పించనున్నట్లు పేర్కొన్నారు. భవన సముదాయంలో అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చనున్నట్లు, శ్రీ రాఘవరాజు వెల్లడించారు.

## చండీఘర్‌లో ఎఐకెఎఫ్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయం

గ్రామీణ భారతదేశంలోని క్షత్రియ యువతీయువకులను వివిధ రంగాల్లో మెరికల్లా తీర్చిదిద్దడం, వారికి ఉన్నత స్థానాలు కల్పించడంతో పాటు వివాహపరంగా వాణిజ్య పరంగా, ఆరోగ్యపరంగా, సాంస్కృతిక, ఆచార వ్యవహారాల పరంగా పూర్తి సమాచారం అందుబాటులో ఉంచనున్నట్లు, దేశవ్యాప్తంగా క్షత్రియ, రాజ్‌పుట్ సంఘాలు, సమితులు, ఇతర సంస్థల వివరాలు, వాటి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రత్యేక వెబ్‌సైట్‌లో భద్రపరచే ప్రయత్నాన్ని గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వెల్లడించారు.

ఢిల్లీకి అతి చేరువగా వ్యాపార, విద్య, వాణిజ్య, సాంస్కృతిక కూడలిగా విరాజిల్లుతున్న 'ఫరీదాబాద్'లో క్షత్రియ భవన సముదాయం ఏర్పాటు చేసుకోవడం సామాజిక వర్గానికే గర్వ కారణమవుతుందని అన్నారు. దేశ విదేశాల్లో క్షత్రియ సామాజిక వర్గీయులకు సమాచార కేంద్రంగానే కాక, సేవా కార్యక్రమాల వేదికగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ఈ కేంద్రం ద్వారా అన్ని రకాల సేవా, సహాయ కార్యక్రమాలు లబ్ధి పొందే అవకాశం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. భవన సముదాయ నిర్మాణం అనుకున్న గడువులో పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరు తమ శక్తి కొలదీ ఆర్థిక వనరులు సమకూర్చాలని, అందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ◆

# పార్లమెంటులో అల్లూరి విగ్రహం ఆంధ్ర క్యాబినేట్‌లో నిర్ణయం

**వి**ప్లవజ్యోతి, వెలుగు తేజం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు చెప్పారు. తెలుగు ప్రజలకే కాకుండా దేశం మొత్తానికి అల్లూరి స్ఫూర్తి అని కొనియాడారు. పార్లమెంట్‌లో అల్లూరి విగ్రహం ఏర్పాటుకు దివంగత ఎర్రన్నాయుడు ఎంపీగా ఉన్నప్పుడే ప్రతిపాదనలు పంపామని, అయితే కొన్ని కారణాల వల్ల ఆలస్యమైందన్నారు. ప్రస్తుత లోక్‌సభ స్పీకర్ దృష్టికి మరోసారి ఈ విషయాన్ని తీసుకెళ్లి అల్లూరి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. విగ్రహానికి అవసరమయ్యే మొత్తం ఖర్చు ప్రభుత్వమే సమకూరుస్తుందని తెలిపారు. అల్లూరి 118వ జయంతిని పురస్కరించుకుని ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని నివాళు లర్పించారు. గత సంవత్సరం తమ ప్రభుత్వం ప్రకటించిన విధంగా అల్లూరి పేరుతో ఏపీలో రూ. 20 కోట్లతో 90 ఎకరాల్లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణలో కొమురం భీం. ఏపీలో అల్లూరి గిరిజనుల కోసం చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల అభివృద్ధికి పాటుపతామన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ రావెల కిషోర్‌బాబు, ఎంపీ శ్రీ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీయుతులు సాయన్న, మాగంటి గోపినాథ్, మాజీ ఎంపి శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేబినెట్ భేటీలోనూ పార్లమెంటులో అల్లూరి విగ్రహ ఏర్పాటుపై చర్చించారు. ఈ మేరకు కేబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేసి లోక్‌సభ స్పీకర్‌కు పంపాలని నిర్ణయించారు. ట్యాంక్‌బండ్‌పై అల్లూరి జయంతి కార్యక్రమానికి క్షత్రియ సేవా సమితి, ఆం.ప్ర. హైదరాబాద్ అధ్యక్ష ఉపాధ్యక్ష, కార్యదర్శి, ఇతర కార్యవర్గ సభ్యులు, నగర ప్రముఖులు హాజరయ్యారు. పార్లమెంటులో అల్లూరి విగ్రహ ప్రతిష్ఠకు ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయిం తీసుకుని ప్రకటించిన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుకు కెఎస్ఎస్ కృతజ్ఞతలు తెలిపింది. ◆



సాధన మాత్రమే విజయానికి రాజపథం.

# భీమవరంలో అల్లూరికి నివాళి

భీమవరం, ఎ.ఎస్.ఆర్.నగర్‌లో అల్లూరి సీతారామరాజు సేవా సమితిలో విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు 118వ జయంతి వేడుకలను అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం ఘనంగా నిర్వహించింది. సభకు ఉపాధ్యక్షులు శ్రీ గొట్టుముక్కల భీమరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి డా॥ గోకరాజు గంగరాజు, ప్రకాశంచౌక్‌లో అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాల వేశారు. తదనంతరం ఎ.యస్.ఆర్.నగర్ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో అల్లూరి విగ్రహానికి పూలమాల అలంకరించారు. ముఖ్య అతిథి శ్రీ గంగరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అందరికి ఆదర్శప్రాయుడని, ఆయన పోరాటాలు కులమతాలకు అతీతంగా జరిగాయని గుర్తుచేశారు. యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు, విశిష్ట అతిథి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు నేటి తరానికి ఆదర్శప్రాయుడని అటువంటి మహనీయుని స్మరించడం అందరి అదృష్టమని, పశ్చిమగోదావరి జిల్లాకు అల్లూరి సీతారామరాజు జిల్లాగా పేరు పెట్టేందుకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సాధిస్తామని వాగ్దానం చేసారు.



కార్యదర్శి శ్రీ కలిదిండి గోపాలకృష్ణంరాజు కార్యదర్శి నివేదిక సమర్పించారు. ఏలూరు ఆశ్రం హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగామెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 800 మంది వచ్చి వివిధ పరీక్షలు చేయించుకొని వైద్యసేవలు పొందారు. ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఎ.యస్.ఆర్.నగర్ ఝాన్సీ లక్ష్మీబాయ్ బాలికల పాఠశాల విద్యార్థినిలు 85 మందికి స్కూలు యూనిఫామ్స్ 150 మందికి దుస్తులు అందించారు. ఉండి శాసన సభ్యులు శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు, డా॥ వేగిరాజు రామకృష్ణంరాజు, శ్రీగోకరాజు వెంకట నరశింహరాజు, శ్రీమంతెన రామలింగరాజు, డా॥ అల్లూరి రామకృష్ణం రాజు, శ్రీగోకరాజు నరశింహరాజు, శ్రీసి.హెచ్.వి.డి. సుబ్రహ్మణ్యరాజు, తదితర ప్రముఖులు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.


వైద్య శిబిరం

◆

# పద్మనాభం మండలంలో అల్లూరి జయంతి

పోరాటం, త్యాగం, సేవానిరితికి నిలువుటద్దం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఆంధ్రా యూనివర్శిటీ సోషియాలజీ విభాగాధిపతి, గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ. రంగారావు అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సీతారామరాజు చేసిన పోరాటం చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించబడిందని ఆయన పేర్కొన్నారు. మన్య ప్రజలను లక్ష్యంగా చేసుకుని బ్రిటిష్ పాలకులు చేసిన అకృత్యాలకు చలించిపోయిన అల్లూరి, అదే స్థాయిలో తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు 118వ జయంతి సందర్భంగా (యూజేఎఫ్) విశాఖ జిల్లా పద్మనాభం మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఆచార్య రంగారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్లూరి జన్మించిన పాండ్రంగి గ్రామానికి అతి సమీపాన మండల కేంద్రంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎం.పి.టి.సి. శ్రీ కె. రాంబాబు మాట్లాడుతూ, అల్లూరి పుట్టిన నేలపై తాను జన్మించినందుకు గర్వపడుతున్నాని చెప్పారు. ఆయన ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన యూజేఎఫ్ అధ్యక్షుడు శ్రీ ఎం.ఆర్.ఎన్.వర్మ మాట్లాడుతూ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు విశాఖలో జన్మించడం ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టమని అన్నారు. ఉత్తరాంధ్రలో జన్మించిన మహనీయుల జయంతులను నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు యూజేఎఫ్ కృషి చేస్తోందని వివరించారు. సీతారామరాజులోని కార్యదీక్ష, వినూత్న ఆలోచన, పట్టుదల, సేవాతత్పరతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, అల్లూరికి ఉత్తరాంధ్రకు ఉన్న సంబంధ విడదీయలేనిదని అన్నారు. పద్మనాభం మండలం ప్రముఖులలో కలసి అల్లూరి జయంతి నిర్వహించినట్లు తెలిపారు. సీతారామరాజు చేసిన పోరాటం కేవలం రెండేళ్ళే అయినా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. కాంతారావు మాట్లాడుతూ, అల్లూరిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సీతారామరాజులోని అకుంఠిత దీక్ష, పట్టుదల అలవర్చుకుంటే లక్ష్యాన్ని సులువుగా అందుకోగలమని సూచించారు. అనంతరం బృంద సభ్యులు సీతారామరాజు జన్మస్థలం పాండ్రంగి వెళ్లి అక్కడ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అల్లూరి బాల్యంలో గడిపిన ఇంటిని కూడా దర్శించారు.



◆



మరొకరితో పోల్చుకోవడం మనలను దిగజార్చుకోవడం.

# కూరగాయలతో ఊరగాయ

నిల్వ పచ్చళ్ళు అనగానే ఆవకాయ గుర్తొస్తుంది. ఆవకాయ అంటే ఒక్క మామిడికాయతోనే కాదు కాయగూరలతో కూడా పెట్టుకోవచ్చు. కాయగూరలు ఎంత ఎక్కువ తింటే అంత మంచిదన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే కాయగూరలతో కేవలం కూరలే కాకుండా అప్పుడప్పుడు ఆవకాయలు కూడా తయారుచేసుకుంటే బాగుంటుంది. అందుకే మీకోసం కొన్ని కాయగూరల ఊరగాయలు ఇస్తున్నాం.

## దొండకాయతో...

**కావాల్సిన పదార్థాలు** - దొండకాయలు - పావు కిలో, ఆవపిండి 100 గ్రాములు, కారం 100 గ్రాములు, ఉప్పు 100గ్రాములు, నువ్వులనూనె పావు కిలో, పసుపు అర టీ స్పూను, ఇంగువ చిటికెడు, మెంతిపిండి ఒక టీ స్పూను, చింతపండు 50గ్రాములు లేదా నిమ్మకాయలు (పెద్దవి) రెండు

**తయారుచేయు విధానం** - ముందుగా దొండకాయల్ని శుభ్రంగా కడిగి పొడిబట్టతో తుడిచి ఆరబెట్టుకోవాలి. ఆరిన తరువాత కాయలకి చిన్న పుల్లతో గాట్లు పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో కొద్దిగా నూనెపోసి ఈ దొండకాయల్ని వేసి స్టౌమీద పెట్టాలి. ఈ గిన్నెపై మరో వెడల్పాటి గిన్నెపెట్టి అందులో నీళ్ళుపోయాలి. ఇప్పుడు దీన్ని చిన్నమంటపై మగ్గనివ్వాలి. కాయలు మెత్తపడ్డాక దించేయాలి.



ఇప్పుడు ఒక గిన్నెలో ఆవపిండి, కారం, మెంతిపిండి, పసుపు వేసి బాగా కలుపుకుని పెట్టుకోవాలి. ఉడికిన దొండకాయలపై నిమ్మరసం వేసి బాగా లిపి ఆవపిండిలో వేసి కలుపుకోవాలి. మిగిలిన నూనెని వేడిచేసి అందులో ఇంగువ వేసి దొండకాయలపై పోయాలి. ఆవపిండి కాయలకు పట్టేలా బాగా కలుపుకుని ఒక గాజుసీసాలో భద్రపరుచుకోవాలి. మూడవ రోజున తింటే ఎంతో రుచిగా ఉంటుంది. ఈ దొండకాయలు ఆవకాయ నెలరోజుల వరకూ పాడవకుండా ఉంటుంది.

## బంగాళాదుంపతో

**కావాల్సిన పదార్థాలు** - బంగాళదుంపలు - పావు కిలో, ఆవపిండి 125 గ్రా, కారం - 125 గ్రా, ఉప్పు 125 గ్రా, నూనె పావుకిలో, మెంతిపిండి అర టీ స్పూను, చింతపండు 25 గ్రా, పసుపు చిటికెడు, ఇంగువ చిటికెడు

**తయారుచేయు విధానం** - బంగాళ దుంపల్ని శుభ్రంగా కడికి తొక్క తీసి చిన్న చిన్న ముక్కలుగా కోసి పక్కనపెట్టుకోవాలి. తరువాత చింతపండుని ఉడికించి గుజ్జు తీసి పెట్టుకోవాలి. సగం నూనెని కాచి అందులో ఇంగువా వేయాలి. ఇప్పుడు ఒక గిన్నెలో ఆవపిండి, కారం, ఉప్పు, మెంతిపిండి, పసుపు వేసి కలిపి బంగాళాదుంప ముక్కల్ని, చింతగుజ్జుని వేసి ఇంగువ వేసిన నూనెని పోస్తూ కలుపుకోవాలి. దీన్ని ఒక గాజుసీసాలో పెట్టి మిగిలిన నూనెని సీసాలో పోసేయ్యాలి. మూడవ రోజున తీసి తింటే చాలా రుచిగా ఉంటుంది. బంగాళదుంపల ఆవకాయ కూడా నెల రోజుల వరకూ పాడవకుండా ఉంటుంది.

## క్యాలిఫవర్‌తో

**కావాల్సిన పదార్థాలు** - కాలిఫ్లవర్ పావు కిలో, ఆవపిండి 100 గ్రా, కారం 100 గ్రా, ఉప్పు 100 గ్రా, నిమ్మకాయలు రెండు, పసుపు అర టీ స్పూను, ఇంగువ చిటికెడు

**తయారుచేయు విధానం** - కాలిఫ్లవర్ ముక్కల్ని నీళ్లు ఉడికించి దించుకోవాలి. ముక్కల్ని కాసేపు ఆరబెట్టుకోవాలి. రెండు టేబుల్ స్పూన్ల నూనెని కాచి అందులో ఇంగువ వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు గిన్నెలో ఆవపిండి, కారం, ఉప్పు, పసుపు, కాలిఫ్లవర్ ముక్కలు వేసి బాగా కలుపుకోవాలి. ఇందులో కాచిన నూనె వేసి కలిపి నిమ్మరసం పిండాలి. దీనిని సీసాలో మిగిలిన నూనెని పచ్చడి పైన పోసుకోవాలి. మూడవరోజుకి కాలిఫ్లవర్ ఆవకాయ రెడీ. ఈ కాలిఫ్లవర్ ఆవకాయ రెండు నెలలు పాడవకుండా ఉంటుంది.

## చిక్కుడుకాయతో..

**కావాల్సిన పదార్థాలు** - చిక్కుడుకాయలు పావుకిలో, ఆవపిండి 125గ్రా, కారం 125 గ్రా, ఉప్పు 125గ్రా, చింతపండు 25గ్రా, పసుపు చిటికెడు, ఇంగువ చిటికెడు

**తయారుచేయువిధానం** - చిక్కుడుకాయల్ని శుభ్రంగా కడుకునిన కాయని రెండు ముక్కలుగా కోసుకోవాలి. తడి లేకుండా ఆరబెట్టి నూనెలో దోరగా వేయించుకోవాలి. చింతపండుని ఉడికించి గుజ్జు తీసి పెట్టుకోవాలి. సగం నూనె తీసుకుని కాచి, అందులో ఇంగువ వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో ఆవపిండి, కారం, ఉప్పు, పసుపు వేసి కలిపి చింతపండు గుజ్జుని, చిక్కుడుకాయ ముక్కల్ని కూడా వేసి కాచిన నూనెని పోస్తూ కలుపుకోవాలి. అంతా బాగా కలిసాక మిగిలిన నూనెని కూడా వేసి కలిపి గాజుసీసాలో భద్రపరచుకోవాలి. ఈ చిక్కుడుకాయల ఆవకాయ ఇరవైరోజుల వరకూ పాడవకుండా ఉంటుంది.

## క్యారెట్‌తో....

**కావాల్సిన పదార్థాలు** - క్యారెట్ పావుకిలో, ఆవపిండి 100గ్రా, కారం 100గ్రా ఉప్పు 100 గ్రా, నిమ్మకాయలు రెండు, నూనె పావుకిలో, పసుపు అర టీ స్పూను, ఇంగువ చిటికెడు

**తయారు చేయు విధానం** - క్యారెట్‌ను శుభ్రంగా కడికి ముక్కలు కోసి ఆరబెట్టుకోవాలి. రెండు టేబుల్ స్పూన్ల నూనెని కాచి అందులో ఇంగువ వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో ఆవపిండి, కారం, ఉప్పు, పసుపు వేసి కలుపుకుని అందులో నిమ్మరసం వేయాలి. తరువాత క్యారెట్ ముక్కల్ని కూడా వేసి ఇంగువ నూనె మెల్లగా పోస్తూ కలుపుకోవాలి. అంతా బాగా కలిసాక సీసాలో పెట్టుకుని మిగిలిన నూనెని పచ్చడిపైన పోసుకోవాలి. మూడవ రోజుకి క్యారెట్ ఆవకాయ రెడీ, ఇలా చేసిన క్యారెట్ పచ్చడి నెలరోజులు నిల్వ ఉంటుంది.

## వంకాయతో

**కావాల్సిన పదార్థాలు** - వంకాయలు పావుకిలో, ఆవపిండి 150 గ్రా, కారం 150 గ్రా, ఉప్పు 150 గ్రా, చింతపండు 50 గ్రా, మెంతిపిండి ఒక టీ స్పూను పసుపు అర టీ స్పూను, ఇంగువ చిటికెడు

**తయారుచేయు విధానం** - ముందుగా వంకాయల్ని మనకి కావాల్సిన సైజులో ముక్కలు కోసుకోవాలి. స్టౌ మీద మందపాటి గిన్నె పెట్టి కొద్దిగా నూనెపోసి కాగాక ఈ ముక్కల్ని వేసి కొద్దిగా మగ్గనిచ్చి దించుకోవాలి. ఇప్పుడు మరో గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి కాగాక ఇంగువ వేసి దింపేయాలి. చింతపండుని ఉడికించి గుజ్జు తీసి పక్కన పెట్టుకోవాలి. ఒక వెడల్పాటి గిన్నెలో ఆవపిండి, కారం, ఉప్పు, మెంతిపిండి, పసుపు వేసి బాగా కలుపుకుని చింతపండు గుజ్జు, వంకాయ ముక్కలు, కాచిన నూనె వేసి కలుపుకోవాలి. దీన్ని గాజుసీసాలో పెట్టాలి. మిగిలిన నూనెని పచ్చడిపై పోసుకోవాలి. అంతే వంకాయ ఆవకాయ తయారయినట్టే. ఇలా చేసిన వంకాయ ఆవకాయ నెల రోజులు వరకూ పాడవకుండా ఉంటుంది.



*అవకాశం తలుపు తట్టదు. మనం వెతుక్కోవాలి.*

# A SUCCESS JOURNEY FROM POTHUMARRU TO CALIFORNIA...

Namboori Bhaskara Raju's life story is essentially a fortuitous journey from a remote village in Krishna district to a world famous university in California. It is said fortuitous because no amount of planning or hard work can assure such a gratifying journey. However, the story is by no means unique; each one has an equally interesting, colorful life story to tell. It has been described the episode as a historical memoir mainly for sharing with family and friends. NBR was the fourth child among six siblings (five brothers and at last one sister) born to Sri Namboori Venkatrama Raju and Smt. Chintalapati Suramma in Pothumarru. They owned a small agricultural land. There was no electricity, running water, or in-home or attached toilets. Children studied around a small kerosene lamp, and even kerosene was often rationed. They didn't know anything better, so it was all very normal for the village life then.



Namboori Bhaskara Raju

He had his high school in Elurupadu and Undi (1953-'59). As there was no high school within easy walking distance from Pothumarru, he studied his 6th grade also in Pothumarru with help from the same elementary school teacher. There was no convenient walk path between Pothumarru and Elurupadu; they made their own paths depending upon the existing floodwaters. The long and tiring school walks had unintended consequences on their studies. He stepped into DNR (WGB) College, Bhimavaram to have his college education. As he was not good in mathematics, he had chosen Biology, Physical Sciences, and Economics & Geography as science subjects for his Pre University Course (PUC). Botany and Zoology were his favorite subjects at DNR College and he kept those interest in them throughout his later studies, and eventually became a biologist. He subsequently enrolled in B.Sc. with Botany, Zoology, and Chemistry as major subjects, but quit DNR College after the first year when he was admitted to College of Agriculture at Banaras Hindu University.

For reasons he could not explain, BHU was his eye opener and provided the needed intellectual academic stimulus. He passed the first year in First Class, which provided further impetus to place him either in First or Second Rank in the class of ~75 students during the subsequent three years. Soon after graduation (B.Sc. Ag. 1965), He was admitted into M.Sc. (Ag) at BHU with specialization in Genetics and Plant Breeding, which he completed in 1967 and ranked first in the class. He subsequently joined into a Ph.D. program in Genetics & Plant Breeding at BHU, and he was also later admitted into a Ph.D. program with scholarship at the Indian Forest Research Institute, Dehradun. However, by then his aim was to do Ph.D. in an advanced foreign country.

Early in 1968, University of Guelph (Canada) offered him admission and a small scholarship to cover his tuition and living expenses. But there was one serious personal matter to consider. By then he was already married (but living alone in a BHU hostel for four years) and his first daughter Geeta was already two years old. His wife Saroja (birth name: Akhila Bharati Swarajya Laxmi) lived with her mother near Bhimavaram while he was studying in BHU. Thus his going to Canada means leaving wife and daughter in India for at least four more years — knowing fully well that the only communication between them would be by letters.



Bhaskara Raju with his family

With a heavy heart, he departed in June 1968 from Hyderabad via Mumbai, Kuwait, Paris, Brussels, and arrived in Toronto one day later than originally scheduled. He was the first Telugu speaking person in the University at the time and didn't know any other Indian in Canada or USA. Within the next few days, he was introduced to 5 or 6 other Indian students mostly from North India, who counseled, comforted, and assured him that they all felt the same initially and that he would be okay in a few weeks. Soon after, he got busy with research, which helped him to overcome my pain and insecurity somewhat.

Some 45-50 years ago, daily life in Canada/USA was certainly very difficult for foreign students not only because of cultural differences and food habits, but also because so few of them were there for mutual support. And, of course, there was no easily available telephone service to India. During his first year in Canada he was hospitalized for several days with a very severe form of Hong Kong flu, which killed one million people worldwide, including the US and Canada. He was worried that he might never see his family again, and also wondered what would happen to his body if died then/there. His Ph.D. research in Canada was on the timing of reproductive cell division (meiosis) in a mushroom fungus (Coprinus), and for the first few months he spent many sleepless nights watching the mushroom cells go through sexual cycle only at nights. He soon realized that its sexual cycle was light/dark sensitive and he was able to reverse the light/dark periods in a growth chamber with a timer-controlled lamp to suit his own diurnal convenience. He completed my Ph.D. in four years as planned and published four papers from his research. HeI was happy that his fungus chromosome photos were among the best ever published for any fungus. Within a few weeks He returned to India in June 1972 for a long awaited, well-deserved reunion with family and friends at Prof. V.S. Raju's home in IIT, Chennai.

In 1972 Telangana agitation was in full swing for a separate statehood, and it took nearly six months for him to find a temporary position in Hyderabad as a CSIR Pool Officer. He was associated with the All India Coordinated Rice Improvement Project in Rajendra Nagar (2-year term) to give him time to look for a permanent position. Fateful journey to Stanford University, USA (1974) and becoming a scientist. In early February 1974, he received an unexpected letter from Professor David Perkins of Stanford University, whom he had never met or corresponded with before. Apparently, David saw his research papers in the library and was impressed by the quality of his fungus chromosome photos.

In 1941 George Beadle and Edward Tatum in Biology Department at Stanford used the fungus Neurospora for their landmark discovery that genes code for enzymes, for which they were awarded a Nobel Prize in 1958. NBR's mentor David Perkins oined Stanford in 1949 and continued Neurospora genetics research for another 57 years, until his death in 2007. David made Stanford the world center for fungal genetics, and NBR was fortunate to join his research group in 1974 and contribute his share of fungal genetics discoveries during the next 33 years. His own research was on the reproductive biology of Neurospora. Hewas fortunate to obtain such specialized training in Canada before going to Stanford. He published a total of 50 research papers on fungal genetics and biology in reputable scientific journals. Several of his Neurospora

(Continued on page 8)



Along with success comes a reputation for wisdom.

# The Art of Being Well...



D.V. Raju

**Many think that wellness is the same as health. That's not exactly the case. Wellness is what comes after good health. Good health makes you feel normal; wellness makes you feel better than you were, both physically and mentally.**

***If you want to be well**... **express yourself:*** the more you keep your emotions bottled up, the more they will manifest physically, often in your stomach or back. When you confide in a trusted friend, there is no need for secrecy. There is relief in speaking your worries out loud. Expressing your concerns in words is an excellent form of therapy.

***If you want to be well…be decisive:*** when you can't make up your mind, you become preoccupied, anxious and aggressive, often leading to more problems. When you make a decision, you can let go of the anguish and contribute more value to the world around you. Indecisive people often suffer from skin problems, nerves and stomach issues.

***If you want to be well…be proactive:*** instead of looking for solutions to the things that are bothering them, some people worry, which is an unproductive behavior. This sort of negativity leads people to make mountains out of mole hills. They engage in self-pity, gossip and adopt a generally pessimistic attitude. We are what we think and negative thoughts drain healthy energy physically which can turn into an actual illness.

***If you want to be well…forget what others think:*** those who base their lives on what is acceptable and fashionable are denying their true selves space to breathe. The energy in pretending to be pulled together and hiding their reality does no one good. They become weighed down and trapped in their own world, leaving no opportunity for being helped or to decide what might actually be good for them.

***If you want to be well…accept yourself:***having confidence and esteem comes from being happy with yourself. When you try escaping your problems and deny your reality, you are not going to lead a healthy life, because accepting yourself is the core of that. When you don't accept your reality, you will spend time being jealous and destructive to yourself and others.

***If you want to be well…learn to trust:*** when you don't trust, you will close yourself off from building strong and deep relationships. When you don't trust others, you are showing a lack of faith in yourself, too. When you do not trust, you cannot have meaningful and productive relationships. You won't know the joy of true friendships and you will be losing out on the opportunity of relating to others.

***If you want to be well…focus on the positive:***make an effort to include humour, laughter and rest in your life. These replenish your health and lead to a longer, happy life. They say laughter is the best medicine, and happiness is certainly a means to a healthy mind and body. ◆

## FROM POTHUMARRU TO CALIFORNIA...

*(Continued from page 7)*

photos now grace the cover pages of 10 scientific journals, in 35 textbooks, numerous government and university websites etc. Many photos are also used as teaching aids in classrooms around the globe.

He retired from active research at Stanford University in November 2007 but he was reappointed as an Emeritus Scientist, so that he would continue to have Stanford University privileges for the rest of his life. Now he visits Stanford at least once a week just to keep in touch with science and colleagues. He thoroughly enjoyed their culture and hospitality during my month-long visit in Korea. His fungal genetics research always required photographing the reproductive biology of normal and mutant strains through a research microscope. He now has ~20,000 scientific photos. In addition to scientific photography, he also enjoys general photography and spend some of his leisure time photographing flowers, wildlife, and friends at social events. Even afterr retirement , he finds more time to read topics of biomedical interest and to share such knowledge with interested friends and relatives at social gatherings.

As he said at the beginning, every life story is unique because of the many chance events that shape many lives. He had a very normal and happy childhood for the village conditions then. His father's love for education pushed me through high school and DNR College. Then certain chance events lead him to BHU in 1961, and later to Canada and USA. My education at BHU, training with Benjamin Lu in Canada, and his long association with David Perkins at Stanford were all synergic flavors of icing on the cake. His 33 years at Stanford was like a fairy tale – a gratifying and fulfilling scientific career — and he couldn't ask for a better academic outcome. After 50 years of happy marriage, He lost his wife & life partner in early February 2014 from an incurable lung disease – pulmonary fibrosis. His three daughters (Geeta, Suja, Meena), who live in the San Francisco Bay Area, provided round the clock care to their mother during the last six months of her life.

NBR says, Pothumarru is a very different village now. Floodwaters are no longer a concern with the taming of Kolleru Lake and Upputeru in the 1970s, and there is a bridge across Upputeru where people used to cross by a small boat to go to Elurupadu High School. Happily, there are three high schools within walking distance from Pothumarru. Furthermore, the economic situation of Pothumarru and many other villages in Krishna and Godavari districts has greatly improved in the last 30 years with the transformation of rice growing farmland to fish and shrimp culture. He concludes by saying that he would like to dedicate this personal journey from "Pothumarru to Stanford University" to the memory of my parents, who raised and educated six children with limited resources, to his wife Akhila Bharati Swarajya Laxmi, who shared his joys and hardships for 50 years, and to his three lovely caring daughters and their families. His two playful grandsons Roshan (20 years) and Raj (16 years) are accomplished Golf players.

for more info visit:

**nbraju@stanford.edu**

◆

# YOU ARE YOUR MIND – 56



